COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 1 ఏప్రిల్, 2016
విజయవాడ

# కేంద్రం రాష్ట్రం ఎడల పక్షపాత వైఖరిని విడనాడాలి

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2015-16 ఆర్థిక సంవత్సరానికి గాను నేడు రూ.900కోట్లు ఆర్థిక సహాయం ప్రకటించింది. నీతి ఆయోగ్ వివరణ ప్రకారం చూస్తే ఇది రూ.700కోట్లే. మన రాష్ట్రానికి కేంద్రం ఇంత ఘోరంగా మొండిచెయ్యి చూపడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

అమరావతి నిర్మాణానికి ఏడాది రూ.8000 కోట్లు అవసరమని రాష్ట్రం కోరితే కేంద్రం విదిల్చింది రూ.200 కోట్లే. పోలవరం ప్రాజెక్టుకు ఇంతవరకు చేసిన ఖర్చులో చెల్లించాల్సినది రూ.4092 కోట్లు. రాబోయే ఏడాదికి మరో 4వేల కోట్లు కలిపితే రూ.8092 కోట్లు. కానీ కేంద్రం ఇచ్చింది 200 కోట్లు మాత్రమే. 2014-15 సంవత్సరపు రెవెన్యూ లోటు భర్తీ నిమిత్తం ఇంకా ఇవ్వవలసింది రూ.13,779 కోట్లు అయితే దాన్ని వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అంటూ కేంద్రం ఇచ్చింది రూ.500 కోట్లు మాత్రమే.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఇంత దారుణంగా అతిక్రమించి రాష్ట్రానికి అన్యాయం చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంకా కేంద్రాన్ని కాళ్లా వేళ్లా పడి ప్రాధేయపడే వైఖరినే అనుసరించడం శోచనీయం. కేంద్రం నుండి రావాల్సిన నిధులు మన ప్రజల హక్కు. వాటిని రాబట్టడానికి చంద్రబాబు అనుసరిస్తున్న వైఖరిని విడనాడాలని సిపియం కోరుతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే రాష్ట్ర ప్రజల సహకారంతో ఈ నిధుల్ని రాబట్టడానికి పూనుకోవాలి విజ్ఞప్తి చేస్తున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి